



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 30 నవంబర్ 2025


## శ్రీ నాగండ్ల దీపక్ చౌదరిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన వాలబోయిన

**- నూతనంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం కాబడిన**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం ఆశీస్సులు మరియు పార్టీ అధిష్టానం పెద్దల ఆశీస్సులతో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియామకం కాబడిన శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి ని వారి స్వగృహములో ఈరోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కండువతో సత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన

2లో

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**-220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు, -నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల -రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు

2లో

## ఉద్యోగ విరమణ పొందిన ASIను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి



2లో

## రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చోద్దు



**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం ఇచ్చిన సీపీఎం నాయకులు బృందం.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రోడ్డు విస్తరణ పేరుతోటి పేదల ఇళ్లను కూల్చొద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. శనివారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. తర్వాత మోతి నగర్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమిషనర్ ఆ ప్రాంతం అంతా తిరిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశాలిచ్చారు. అనంతరం కార్పొరేషన్ వద్ద జరిగిన సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం దినదిన అభివృద్ధి చెందుతున్న నగరం దాని కనుగుణంగా ఎక్కడైతే రోడ్లు వెడల్పు అవసరం ఉంటుందో అక్కడ రోడ్లు విస్తరణ చేయాలని కానీ పట్టణంలో అవసరం ఉన్న చోట

2లో

## ఘనంగా కేసీఆర్ దీక్ష దివాస్ వేడుకలు

3లో



# రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చొద్దు

మొదటిపేజీ తరువాయి


రోడ్లు విస్తరణ చేయకుండా, అనవసరం చోట రోడ్లు విస్తరణ పేరుతో నిరుపేద ప్రజలను ఇండ్లను తొలగిస్తామని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రస్తుతం17, 27,28, 29, 30 వ డివిజన్లో రోడ్లు వెడల్పు 30,40 అడుగులు వెడల్పుగా ఉన్నాయి అని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు ప్రస్తుతం ఉన్న రోడ్లు వెడల్పు సరిపోతాయి అని , కానీ కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు వాళ్ళ కమిషన్ల కోసం కక్కుర్తి పడి పేద ప్రజల ఇల్లులు పోయే విధంగా 70,80 అడుగులు రోడ్లు వేస్తామని ఇండ్లకు మార్కులు పెట్టించడం వంటి చర్యలు ప్రజలను భయాందోళనలకు గురి చేయడమే అని ఆరోపించారు ఇప్పటికైనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి ప్రజల కోరిక మేరకు ప్రజలు కోరుకున్న విధంగా అక్కడ ఏదైతే రోడ్డు ఉందో అదే రోడ్డును కొనసాగించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం ఉన్న రోడ్డుని సిసి రోడ్డు నిర్మించాలని అప్పుడు ప్రజలకు కూడా నష్టం వాటిల్లదని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం



ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, సిపిఎం ఖమ్మం డివిజన్ డివిజన్ నాయకులు 31 డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, షేక్ హిమామ్, యర్రా రంజిత్, షేక్ బాబు, నాయిని నరసింహారావు, రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, షేక్ మస్తాన్, పాల్గొన్నారు.

## శ్రీ నాగండ్ల దీపక్ చౌదరిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన వాలబోయిన

మొదటిపేజీ తరువాయి



వెంకటేశ్వర్లుదుర్గ భవాని ముదిరాజ్ . నూతన నగర పార్టీ అధ్యక్షులు దీపక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో 58వ డివిజన్ ముఖ్యులు మరియు పెద్దలు మున్నేన జగన్, పాలడుగు నాగేశ్వరరావు, కందుకూరి వెంకటేశ్వర్లు, జల్లా నాగరాజు, పాలకి వెంకటాచారి, పింగళి రమ్య, మామిడాల బేబీ, బుర్రి వెంకటేశ్వర్లు, పసుపునూటి రవికుమార్, కాసాని కూవేలుడు, ముత్యం సూర్య, షేక్ బాబా, లింగం ఉపేందర్, మంజుల శేఖర్, కమటం వెంకన్న, పొల్వాయి సుధాకర్, షేక్ మల్సూర్, ఏ మహేష్, పల్లపు సీతయ్య, పొల్వాయి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా ప్రొఫెషనల్ డే

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

శనివారం త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి




ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్‌ఓ మురళి కృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు....

మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రెయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ASIను సన్మానించిన పోలీస్ కమిషనర్

మొదటిపేజీ తరువాయి

జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, RI కామరాజు పాల్గొన్నారు.

## హెల్మెట్లు & సీట్ బెల్టుల వినియోగం.. డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత



ఖమ్మం (సూర్య బ్యూరో):

హెల్మెట్లు & సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వెంసూర్ ఎస్సై కవిత అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

### - శాలువా కప్పి అభినందించిన రామసహాయం

ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ..పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముల్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా - అర్డర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా-అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 30 నవంబర్ 2025

# ఘనంగా కేసీఆర్ దీక్ష దివాస్ వేడుకలు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నవంబర్ 29 కేసీఆర్ దీక్ష దివాస్ వేడుకలు..ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దీక్ష దివాస్ వేడుకలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, లింగాల కమల్ రాజు పాల్గొన్నారు .తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29వ తేదీ కెసిఆర్ పూనుకున్న దీక్ష దివాస్ కార్యక్రమంతో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్న మహత్తరమైన రోజుగా వర్ణించిన నేతలు..కెసిఆర్ దీక్షను నీరుగార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను గుర్తుచేసిన తెలంగాణ ఉద్యమకారులు...కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో చావు నోట్ల వరకు వెళ్లి పోరాడిన కేసీఆర్ గారి నవంబర్ 29 దీక్ష దివాస్ సంబంధించిన చిత్రాలను పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదట తెలంగాణ ఉద్యమకారుల స్తూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలభిషేకం నిర్వహించి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య నేతలు మాట్లాడుతూ నాటి కెసిఆర్ ఉద్యమ చరిత్రను నవంబర్ 29 దీక్షా దివస్ చేపట్టిన విధానాలను నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై బిఆర్ఎస్ పార్టీపై చేసిన కుట్రలను పార్టీ



నేతలు తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బతికున్నంత వరకు కేసీఆర్ చేయి వదిలేది లేదు..మాజీ మంత్రి పువ్వాడ..

### -చావు నోట్లో తలపెట్టి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ఉద్యమం మొదలుపెట్టిన కేసీఆర్..

### -తెలంగాణ రాకుండా అడ్డుకున్న సమైక్యవాదులు..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆనాటి ఉద్యమ సమయంలో తెలంగాణ రాకుండా అడ్డుకునే నాయకుల కోసం రైపిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి..నవంబర్ 29 దీక్ష దివస్ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు..అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ నవంబర్ 29 దీక్ష దివస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ఒక కీలక గట్టం. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ గారు మొదలుపెట్టిన నిరాహార దీక్ష ఆనాడు చేసిన ఉద్యమం,నవంబర్ 29 కేసీఆర్ దీక్ష దివస్ తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు.కేసీఆర్ గారు దీక్ష విరమించిన తరువాత 2009 నుండి 2014 అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇవ్వకుండా కుట్ర చేసింది.తెలంగాణ కోసం ఖమ్మంలో నిరాహార దీక్ష చేసినప్పుడు తప్పుడు ఆరోపణలు చేసి బలవంతంగా దీక్ష విరమించే ప్రయత్నం చేసారు.కేసీఆర్ గారు ఖమ్మం జైల్లో ఉన్నప్పుడు పువ్వాడ నాగేశ్వరరావు గారు జైలుకు వెళ్ళి మద్దతు తెలిపారు.సిపిఐ పార్టీ ఎమ్ఎల్ పార్టీ ఉద్యమానికి మద్దతుగా నిలిచాయి.తెలంగాణ సాధించిన చరిత్ర రాబోయే తరాలకు తెలియజేయాలి.కేసీఆర్ ను వదిలేసి పోయినవాళ్ళు అందరు ద్రోహులు.కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేద్దాం మళ్ళీ మంచి రోజులు వస్తాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టిన వెనకాడొద్దు.ముందు రాబోయేది 3.0 రప్పా.. రప్పా..అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం



జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సి తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాల ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ చైర్మన్ %=జీజ% కృష్ణ,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్ నాయకులు వెంకట్ రమణ,రామ్మూర్తి, తిరుమలరావు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్‌లోకి చేరిక

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి : సూర్య మేజర్ న్యూస్ :**
నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత - ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు నైపుణ్యాలకు అడుగు - ఇండస్ట్రీ విజిట్

## -శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ- పోనేకల్








**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
శనివారం స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ ఎం.బి.ఎ విద్యార్థులు సూర్యాపేటలో ఉన్న సుధాకర్ పి వి సి పైప్స్ ఇండస్ట్రీని మరియు నకిరేకల్ లోని వి న్ ర్ డైరీ ని సందర్శించారు. ఈ ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు సంస్థలో అనుసరిస్తున్న మెనేజ్‌మెంట్ సిస్టమ్, సేల్స్ %డ% మార్కెటింగ్ వ్యూహాలు, ఫైనాన్స్ మరియు అకౌంటింగ్ ప్రక్రియలు, అలాగే ఉత్పత్తి విభాగానికి సంబంధించిన పలు కీలక అంశాలు అయిన పరిశ్రమ ఆధారిత జ్ఞానం, ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ వంటి అంశాల పై కంపెనీ ప్రతినిధులు రవి శంకర్,టి స్ న్ మూర్తి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుధాకర్ పైప్స్ ఇండస్ట్రీ వంటి ప్రముఖ తయారీ సంస్థను సందర్శించడం ద్వారా మా ఎం.బి.ఎ విద్యార్థులకు వాస్తవ సమయ పరిశ్రమ కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహన లభించింది అని ఈ ఇండస్ట్రియల్ విజిట్ వారి మేనేజ్‌మెంట్ జ్ఞానాన్ని మరింత విస్తరించడమే కాకుండా భవిష్యత్ కెరీర్‌కి అవసరమైన ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ ను కూడా లభించింది అని అన్నారు.

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఎం.బి.ఎ కోర్సుల్లో సబ్జెక్ట్‌లతో పాటు ఇండస్ట్రియల్ విజిట్స్, వర్క్‌షాప్‌లు, ఫీల్డ్ స్టడీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ముఖ్యం అని ఇవి విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందిస్తూ, వారి కమ్యూనికేషన్, లీడర్‌షిప్, ప్రాబ్లమ్-సాల్వింగ్ మరియు ఇండస్ట్రీ రెడీనెస్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగ్యపతి డాక్టర్ ప్రణతి, నటరాజ్, నరేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు**
**-కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**
**-భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు









సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ఫ్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, పాల్గొన్నారు.

# ఆంగ్ల విభాగంలో దైద విజయప్రకాష్‌కు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
"వాయిసెస్ ఆఫ్ ది అన్ హెర్డ్: ఏ కల్చరల్ అప్రోచ్ టు రూడి వీబ్ సెలెక్ట్ నావెల్స్"అనే పరిశోదక అంశంపై ఆంగ్ల విభాగాధిపతి, సహాయఆచార్యులు డా.ఆర్. మేఘనారావ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్టా రాజేందర్ తెలిపారు..ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలోని స్కూల్ హెడ్ మాస్టర్ దైద అబ్రహం కుమారుడైన ప్రకాష్, ప్రభుత్వ హైస్కూల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివి సూర్యాపేటలో త్రివేణి కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ శ్రీ వెంకటేశ్వర కళాశాలలో ఆంగ్ల సాహిత్యంలో చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని నిజాం కళాశాలలో ఆంగ్ల సాహిత్యం పై పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ చేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో కెనడా నవలా సాహిత్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనాపత్రాలు ప్రచురించారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగ ఇంచార్జ్ శాఖాధిపతిగా, ప్రజా సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయప్రకాష్ తనకు పరిశోధనలో సహకరించిన విభాగాధిపతి మేఘన రావుకి,కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డికి, రిజిస్ట్రార్ రామచంద్రం కు శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ కి, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ కి పరిశోదనకు సహకరించిన అందరు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రిపోర్టర్ బాలరాజును సన్మానించిన ఏఐసీసీ



**కల్లూరు, నవంబర్ 29(సూర్య న్యూస్):**
అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఏనోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు ధర్నాసి బాలరాజును ఘనంగా సన్మానించారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర, ఖమ్మం జిల్లా కమిటీ వారు ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించడంతో టీజీఎం చర్చ నందు ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్,మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరంజ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఓనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 30 నవంబర్ 2025

# అయ్యప్ప నామస్మరణతో పులకించిన భక్తులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్

సత్తుపల్లి నందు కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు 24 రోజులుగా నిర్వహిస్తున్న పడి పూజా కార్యక్రమాలు ముగింపు సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ పరిసరాలు పులకించాయి. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు కార్యదర్శి బొంతు శ్రీనివాస్ సారధ్యంలో ఆలయ ప్రధానార్చకులు వెంకట సురేష్ ఆచార్యులు పడిపూజ నిర్వహించగా చింతలపూడి వాస్తవ్యులు డోలక్ సుబ్బారావు గురుస్వామి శిష్య బృందం సంకీర్తనతో భక్తులు పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గం పడిపూజ కార్యక్రమానికి సహకరించిన భక్తులను స్వామివారి శేష వస్త్రం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుడిమెట్ల సోమేశ్వరరావు భీమిశెట్టి శ్రీనివాస్ పోలిశెట్టి శివకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజు మిరియం సురేష్ హరికృష్ణ గోదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన జాలాది

వైరా రూరల్ (సూర్య న్యూస్):-



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు లుగా నియమి తులైన నుతి సత్యనా రాయణ ను శని వారం వైరాలో ఆయన నివాస ము నందు ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీతారాములు, మిట్టపల్లి నాగి ,వీరంశెట్టి సీతారాములు, మరికంటి రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

I, **SHAIK MAHAMMAD**
S/o **SHAIK BABU SAHEB**
R/O 385/3, Ladak Bazar,
Madhira (V)&(mdl)
Khammam Dist. Telangaana, INDIA.
I have lost my Original
Passort bearing **No. L5580081,**
While I am moving in Madhira town
on 27-11-2025.Anybody found
please inform.

**8754931903**

# ఊరిని గెలిపించేలా నిర్ణయాలుండాలి

## - ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగితే ఆ గ్రామం సుభిక్షంగా ఉంటుందని, ఈ విషయాన్ని గ్రహించి ప్రతి రాజకీయ నాయకుడు, కార్యకర్త ఊరు గెలిచే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ముష్కరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏసీబీ మాట్లాడారు. వచ్చే పక్షం రోజులు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియ నుంచి మొదలుకుని అభ్యర్థులు విజయం సాధించిన తర్వాత సైతం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలన్నారు.

### ప్రతి సెక్టార్‌కు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్

గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ పరిధిలో 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలు చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. కుల, మతాలుగా విభజించి ప్రచారం నిర్వహించరాదన్నారు. పోలింగ్ కేంద్రం చుట్టూ ఉన్న 200 మీటర్ల లోపు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ స్టేషన్‌కు తీసుకోవచ్చు ఓటు హక్కు వినియోగించే విధంగా ఎన్నికల సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీ నాయకుల ప్రమేయం ఉండవద్దన్నారు. సోదరభావంతో సంయమనం పాటిస్తూ



ఎన్నికల ప్రచార ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పోలింగ్ ఓట్ల లెక్కింపు అనంతరం ఊరేగింపులు పూర్తిగా నిషేధమని, ఎన్నికల ప్రచార సమయ ంలో ర్యాలీలు నిర్వహిం చినట్లయితే ఒకరోజు ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మండలంలో 8 సెక్టార్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్‌కు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాధ్యమైనంత వరకు గ్రామస్తులు తమకు ఆమోదయోగ్యమైన వ్యక్తిని గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అందరికీ మంచిదన్నారు.

### ఎన్నికల ప్రశాంతత అందరి బాధ్యత

ఎన్నికల సమయంలో ఎలాంటి సందేహాలు, ఇతర విషయాలు మీ పరిధిలోకి వచ్చినట్లయితే రూరల్ సీఐ, ఏసీపీ, జోనల్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, మండలంలో మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే రాబోయే రోజుల్లో సదరు వ్యక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని, ఈ పక్షం రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణ 24 గంటల పాటు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పుష్కరాజ్, పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆయా గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెదిరిన వెనుక బడిన వర్గాల స్వప్నం

## -పార్టీ పరంగా బీసీల ఎదురుచూపులు

## -కోర్టుల తీర్పుతో చెదిరిన వెనుకబడిన వర్గాల స్వప్నం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పార్టీ పరంగా బిసిలు స్థానాల కోసం వెనుక బడిన తరగతుల వర్గాలు ఎదురు చూస్తున్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన కులాలకు ( బీసీ) రిజర్వేషన్ల రూపంలో సముచితస్థానం దక్కుతుందనే ఆశలు కలగానే మిగిలాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటినుంచో పాగా వేసిన ఆధిపత్య వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా చెక్ పెట్టొచ్చనుకున్న వెనుకబడిన వర్గాల నేతల స్వప్నం చెదిరింది. అన్ని పాలక పార్టీలు అరచేతిలో స్వర్గాన్ని చూపాయి. రాజ్యాంగ సవరణ జరగకుండా స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదని కోర్టులు స్పష్టం చేశాక అటు హామీ ఇచ్చిన పార్టీగానీ,ఇటు రిజర్వేషన్లు కల్పించే అధికారం ఉన్న పార్టీ గానీ, పోరాడాల్సిన ప్రతిపక్ష పార్టీ గానీ కిమ్మనకుండా ఉన్నాయి. ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం తప్ప వెనుకబడిన వర్గాలకు ఒరిగిందేమీ లేదు. పెనుబల్లి మండలంలో ఉన్న 33 గ్రామపంచాయతీల్లో 8 గ్రామపంచాయతీలు ఏజెన్సీ ఏరియా పరిధిలో ఉన్నాయి. షెడ్యూల్ ఏరియాలో సర్పంచ్ అభ్యర్థులుగా మొత్తం ఎస్టీ అభ్యర్థులే పోటీ చేయాల్సి ఉంటుంది. వార్డుల్లో సగం స్థానాలు ఎస్టీలకు కేటాయించగా మిగిలిన స్థానాలు జనరల్ కేటగిరీలో ఉంటాయి. మొత్తంగా ఏజెన్సీ ఏరియాలో బీసీ రిజర్వేషన్లు అనేవి అమలు కావు. ఏజెన్సీ స్థానాలు పోను మండలంలో మిగిలిన 25 గ్రామపంచాయతీల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలులైతే 11 మంది బీసీ అభ్యర్థులకు అవకాశం లభించేది. ప్రస్తుతం ఉన్న 21 శాతం మూలంగా కేవలం 6 గురికి మాత్రమే పోటీ చేసేందుకు వీలు పడుతుంది. వార్డుల్లో కూడా ఇదే దామాషాలో నష్టపోవాల్సి వస్తుంది. సుప్రీం కోర్టులో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చుక్కెదురైన తర్వాత పార్టీ పరంగా 42 శాతాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు, ఇతర మంత్రులు ఎన్నోసార్లు బహిరంగంగా ప్రకటించారు. ఇప్పుడు ఆ పార్టీ తన వాగ్దానాన్ని అమలు చేసి ఇతర పార్టీలకు సవాలుగా నిలుస్తుందా లేదా అనేది చర్చనీయాంశమవుతుంది. కాంగ్రెస్ పార్టీ




మాట మీద ఉంటుందా లేదా అనేది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఎదురు చూస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే చేతుల్లో పెట్టినట్టుగా తెలుస్తోంది. పెనుబల్లి మండలంలో రామచంద్రాపురం పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని గ్రామ ప్రజల సమక్షంలోనే ఎమ్మెల్యే మట్టా దయానంద్ రాగమయి ప్రకటించారు. ఇప్పటివరకు అమలైన కొద్దిపాటి రిజర్వేషన్ల ద్వారా గ్రామ, మండల స్థాయిలో ఎంతోమంది వెనుకబడిన వర్గాలకు చెందిన కార్యకర్తలు రాజకీయంగా ఎదగ గలిగారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయితే ఇంకా ఎక్కువ స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చెందగలమని ఆ వర్గాల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయి నాయకులుగా ఎదిగి చట్ట సభల్లో పోటీకి ఎదురవుతామేమోనని రాజకీయ పార్టీలు రిజర్వేషన్లకు మోకాలడ్డుతున్నాయని బీసీ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికీ స్థానిక సంస్థల్లో,చట్టసభల్లో ఉన్నత కులాలే ఆధిపత్యం చలా ఇస్తున్నాయని పెనుబల్లి మండల బీసీ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కాటినేని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. చట్టపరంగా రిజర్వేషన్లు అమలు కాకపోతే ఈ ఆధిపత్య సమాజంలో వెనుకబడిన వర్గాలు రాజకీయంగా ఎదగడం సాధ్యపడదన్నారు. ప్రజాస్వామ్యస్థానంలో ధనస్వామ్యం రాజ్యమేలుతోందని విమర్శించారు.

# డిసెంబర్ 1న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణస్వీకారం



వైరా రూరల్ (సూర్య న్యూస్):- డిసెంబర్ ఒకటిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తెలియజేశారు.సంస్థ గత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియన్ కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించిన విషయాన్ని అందరికీ తెలియజేసే విధంగా అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండల స్థానాలు రక్షింపడానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ డిసెంబర్ ఒకటో తేదీన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో ఆయన పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు సభ్యులు రామ సహాయ రఘురాం రెడ్డి శాసనసభ్యులు,శ్రీమతి మట్ట రాఘమై,మాలోత్ రామదాసు నాయక్ పాల్గొన్నారు వీరితోపాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ శ్రీ రాయల నాగేశ్వరరావు మువ్వా విజయబాబు శాసనసభ్యులు మాజీ సభ్యులు కొండపల్లి కోటేశ్వరావు హోటల్ నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ కొనుగోలు నీర్ల మేయర్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగడ్డ హనుమంతరావు పాల్గొన్నారు జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆత్మ కమిటీ చైర్మన్లు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుతం మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయంతో చేయాలని కోరారు.

# బిజెపి ప్రభుత్వం మోదీ వలనే గ్రామాల అభివృద్ధి

## - ఖమ్మం బిజెపి కార్పొరేటర్ సత్యనారాయణ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన పెనుబల్లి మండలం గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం బిజెపి కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ గారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాలలో నిర్మించిన సిమెంట్ రోడ్లకు ,పల్లె ప్రకృతి వనాలకు, స్మశానవాటికలకు, గ్రామాలలో వెలుగుతున్న ఎల్ఈడి బల్బులకు, రైతు వేదికలకు పెద్ద ఎత్తున నిధులు అందించడం జరిగిందని అన్నారు. మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున బిజెపి అభ్యర్థులు గెలవబోతుందన్నారు. గ్రామపంచాయతీలకు కోట్లాది రూపాయల మంజూరు చేస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరరాజు, పెనుబల్లి మండల ప్రభారి రీగన ప్రతాప్, పడిగల మధుసూదన్ రావు, గాయం నాగరాజు, చెక్కిలాల మంగేష్, కొనకాల వెంకటస్వామి, పేర్ల మహేష్, తిరుపతమ్మ, రామకృష్ణ, రాము, సుధాకర్, శివకృష్ణ, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలల క్రీడోత్సవాలు





సూర్య ప్రతినిధి ఖమ్మం క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి.ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ క్రీడలు నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాన్నీ చూపుతాయి. విద్య సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్.క్రీడలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయి. శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య.శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ స్థాయి క్రీడలు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు శ్రీ చైతన్య విద్యా సంస్థల జోనల్ క్రీడలు శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఖమ్మం 2టౌన్ సీఐ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ లు విచ్చేసి జ్యోతి ప్రజ్వాలన గావించారు. మొత్తం ఈ క్రీడలలో 13 బ్రాంచ్ లు నుండి విద్యార్థులు దాదాపు 1600 మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఈ క్రీడలు అనేవి పరిష్కరించే మార్గాన్ని సూచిస్తాయి అనే వివరించారు విద్యార్థులు చదవడం కాకుండా అన్ని రకాలుగా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని దానికి నిదర్శనంగా ఈ వార్షిక ఆటల పోటీలు నిర్వహిస్తూ, నేటి యాంత్రిక జీవితంలో విద్యార్థులు చదువులకు అంకితం అవుతున్నారని వారికి ఇలాంటి ఆటలు ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు విద్యార్థులలో విజయం పట్ల పట్ల అభిరుచి, విద్యార్థుల మధ్య ఐక్యతకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని, విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు తోడ్పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, కోకో, త్రోబాల్, చెస్,క్యారమ్స్, మరియు 100మీ రన్నింగ్ వంటి క్రీడలు లో పోటీ పడతారని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు గౌరవ వందనాన్ని స్వీకరించి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డీజీఎం చైతన్ మాదుర్, చీఫ్ అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు, కృష్ణారావు, పాఠశాలల ప్రిన్సిపల్స్ టీ .ఎల్ .యన్ .శర్మ, నాగ ప్రవీణ ఇతర బ్రాంచీల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం అర్బన్ గ్రామ పరిపాలనా అధికారుల నూతన కార్యవర్గం ఎన్నిక

## -అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్

## -ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ





ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం అర్బన్ మండల గ్రామ పరిపాలనా అధికారుల (జిపిఓ) మండల కమిటీ ఖమ్మం జిల్లా, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో షేక్ నాగుల మీరా , గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ, ప్రధాన కార్యదర్శి బి వీరన్న, కోశాధికారి గా బ్రహ్మం కార్యవర్గ సభ్యులుగా కొండబాల వెంకటేశ్వరరావు, షేక్ అహ్మద్, బి రాంబాబు, జమల్, అన్వర్, శ్రీలక్ష్మి, శ్రీను, ఉమారాణి, హుస్సేన్ ఎన్నుకోవడం జరిగింది.జిపిఓ నూతన కార్యవర్గ సభ్యులు తాసిల్దార్ సైదులు ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కార్యవర్గ జాబితాను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమని, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నెల్లూరి లవన్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితమే గ్రామ పాలన అధికారులుగా నియమకం పొందామని, మండలంలో గ్రామ పాలన అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటామని పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... రెండవ సాధారణ ఎన్నికలు పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక ఎన్నికలు 2025 నిర్వహనకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నిక కమిషన్ ఆదేశాలతో స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమైయ్యారు. పెనుబల్లి మండలంలో 32 పంచాయితిలకు డిసెంబర్ నెల 17 జరగనున్నాయి. శనివారం మండల కేంద్రంలోని ఆర్య వైశ్య కల్యాణ పడపంలో ఎన్నికల నిర్వహణకు పోలింగ్ నిర్వహణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రీసైడింగ్ అధికారులకు, సహాయ ప్రీసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహనకు అధికారులు శిక్షణ ఇచ్చారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు ఓపెన్, క్లోజ్ చేయడంలో ఓటు గుర్తులు, ఓటింగ్ జరిపే ప్రక్రియ వంటి అంశాలలో శిక్షణనిచ్చి ఓటింగ్ నియమాలను అధికారులు వివరించారు.

# ప్రజా ఉద్యమ స్ఫూర్తితో ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

## - సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... భూ పోరాట ప్రజా ఉద్యమాల స్ఫూర్తితో స్థానిక సంస్థల గెలుపుకు కృషి చేయాలి. సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. పెనుబల్లి మండలం వియం బంజర్ సిపిఎం కార్యాలయంలో శనివారం చలమాల నరసరావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పెనుబల్లి మండలం లో 8 కేంద్రాల్లో భూ పోరాటం ద్వారా పేదలకు భూమి దక్కిందని అదే స్ఫూర్తితో ఆయా గ్రామ సర్పంచులకు వార్డు మెంబర్లకు పోటీ నిర్వహించి విజయం సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందాయని అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తేనే కాలనీ ఇల్లు, పెన్షన్లు అంటూ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు నాటకీయంగా వ్యవహరిస్తున్నారని, నిత్యం ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల్లో బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రావు మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మొదల కృష్ణయ్య, తడిక మల్ల చిరంజీవి, చిమటవిశ్వనాథం, మెట్టపల్లి నాగమణి,గుడిమెట్ల బాబు, రాజనేని మంగమ్మ, తాండ్ర రాజేశ్వరరావు, రాములు పాల్గొన్నారు.

# ఇద్దరు యువకులపై ఫోక్సో కేసు నమోదు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలిక ను పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా షరీఫ్, అనే ఇద్దరు యువకులు ప్రేమించమని వెంటపడి వేధిస్తూ బెదిరించడమే కాకుండా మైనర్ బాలిక పైన గురువారం రాత్రి దాడి చేయడంతో అట్టి మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసు స్టేషన్ నందు యస్ ఐ ప్రదీప్ ఇట్టి దరఖాస్తు పైన పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అట్టి కేసులో నిందితులు అయిన సత్తుపల్లి పట్టణానికి చెందిన కి చెందిన పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌల ఏ షరీఫ్,అను ఇద్దరు యువకులు నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

12లో





## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)**
డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వవిద్యాలయంలో ని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు–భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్య మంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను మిగతా 8లో

# కారుకు అష్టమి అడ్డొచ్చింది

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు కారుకి అష్టమి అడ్డొచ్చింది. అష్టమి తిధినాడు ఏ పని చేసినా అష్ట కష్టాల పాలవు తామనే నానుడిని గుర్తు చేసుకుని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎవరూ రెండవ రోజు నామినేషన్ లు దాఖలు చేయలేదు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభిం చిన మొదటి రోజు చర్ల మండల పరిధిలోని పెద్ద మిడిసిలేరు, ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులు నామినే షన్లు దాఖలు చేసారు కానీ రెండవ రోజు తిథి అష్టమి కావడంతో సెంటిమెంట్ పనిచేయదని భావించి ఆరోజు నామినేషన్ వేయ కుండా మరుసటి రోజుకు వాయిదా వేసుకున్నారు.

- కారు నామినేషన్లకు తిథీ బ్రేక్
- గ్యాప్ లో గులాబీ అభ్యర్థులు హస్తం నేతలతో మంతనాలు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**
కాగా గత పదేళ్లు గ్రామపంచాయతీలలో ఒక వెలుగు వెలిగిన బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీలకు పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారు. చర్ల మేజర్ పంచాయతీకి కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ నుండే పోటీ చేస్తారు.అనుకున్న అభ్యర్థులు సైతం కాంగ్రెస్ నాయకులతో గత రెండు రోజులుగా మంతనాలు జరపుతుండడంతో గులాబీ పార్టీ నాయకులు కొంత అయోమయ స్థితిలో ఉన్నారని చెప్పవచ్చు. విజయ కాలనీకి చెందిన యువ నాయకుడు, బస్టాండ్ ఏరియా, పద్మశాలి బజార్ లకు చెందిన ఇద్దరు ముఖ్య మహిళా నేతలు.....మొత్తం ముగ్గురు అభ్యర్థులలో ఒక్కరైనా చర్ల మేజర్ పంచాయతీకి సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తారు అనే ఊహాగానాలు వినిపించినప్పటికీ ఆ ముగ్గురు కాంగ్రెస్ నాయకులతో మంతనాలు జరుపుతుండడం కారు పార్టీని కలవరపరుస్తుంది




మిగతా 8లో

# భక్తులు మెచ్చేలా ముక్కోటి ఏర్పాట్లు ఉండాలి

- అధికారులు నిర్లక్ష్యం చేయవద్దు..
- ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలి...
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి...
- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు...
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో డిసెంబర్ లో నిర్వహించబోయే ముక్కోటి ఏకాదశి, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు.శుక్రవారం భద్రాచలం విచ్చేసిన కలెక్టర్ డిసెంబర్ 29న, తెప్పోత్సవం 30న, ముక్కోటి ఏకాదశి జరుగుతున్న ఏర్పాట్లు భక్తులు నిచ్చేలాఉండాలని, అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, సమయానికి పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదని అధికారులను ఆయన హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు భద్రాద్రి కి తరలి వస్తారని, భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగవద్దని సూచించారు. మిగతా 8లో



## వైద్యురాలి నిర్లక్ష్యంతో పసికందు మృతి

### శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో దారుణం

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-**
పాల్వంచ పట్టణంలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్ లో చోటుచేసుకున్న దారుణ ఘటన కలకలం రేపింది. పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ కుంజా భవాని (24) పట్ల ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు చూపిన అమానవీయ నిర్లక్ష్యం కారణంగా ఆమె బిడ్డ ప్రసవంలోనే మృతి చెందింది. మిగతా 10లో

# కారుకు అష్టమి అడ్డొచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

మేజర్ పంచాయతీ మినహా మిగిలిన 25 పంచాయతీలకు అభ్యర్థులను ఖరారు చేసినప్పటికీ కేవలం రెండు నామినేషన్లు మాత్రమే దాఖలు చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు కొంత అయోమయంలోనే ఉన్నారని తెలుస్తోంది.ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నేతృత్వంలో మండల నాయకులు దొడ్డి తాతారావు, అజీజ్, కాకి అనిల్ లు నామినేషన్ వేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థుల్లో ధైర్యం నింపుతూ స్థానిక సమరంలో గెలుపు బాటలు వేసేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

# భక్తులు మెచ్చేలా ముక్కోటి ఏర్పాట్లు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్లు, భక్తుల కోసం సెక్టార్ వైజ్ ఏర్పాట్లు వంటి తదితర అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం వైపు గా క్యూ లైన్ల ఏర్పాటు, త్రాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయలు కచ్చితంగా పూర్తిస్థాయిలో, చేయాలని సూచించారు. రెస్క్యూ టీమ్‌లు, అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ క్రమంలో ఉత్తర ద్వారం వద్ద బారికేడింగ్, క్యూ లైన్ కవర్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సమాచార ప్యానెల్స్, పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.. ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు కీలకమని, పంచాయతీ, దేవస్థానం అధికారులు సమన్వయం తో విధులు నిర్వహించాలని ఆదేశించారు.అధికారుల నిర్లక్ష్య ధోరణి నా దృష్టికి వస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదర్ రావు, ఇంజినీరింగ్ ఈఈ వి. రవీంద్రనాథ్, ఏఈఓలు శ్రవణ్ కుమార్, భవానీ, రామకృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వేగవంతంగా పూర్తి చేయాలి.విశ్వ విద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.పర్యటన రూట్‌మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో ఎక్స్ లెంట్ విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్ర స్థాయి ఇన్ స్పెయిర్ కు విద్యార్థిని ఎంపిక






**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెంలోని సెంట్ మేరీ పాఠశాలల్ జిల్లాస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో మణుగూరు ఎక్స్ లెంట్ విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టుల ప్రదర్శనలతో మెరిసారు. 53 వ రాజ్యస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ఎక్సలెంట్ విద్యార్థులు వేస్ట్ మేనేజ్ మెంట్ అండ్ రీసైకిలింగ్ ఆఫ్ ప్లాస్టిక్ సీనియర్ విభాగంలో 'ప్లాస్టిక్ రోడ్'కు సంబంధించిన ప్రాజెక్టును శ్రీహిల్ల యన్ విజ్వల్, యోగేష్ విద్యార్థులకు రెండవ స్థానం దక్కింది.మ్యాథ్స్ మోడలింగ్ జూనియర్ విభాగంలో పావన శ్రీ ,తమన్న, మీనాక్షి విద్యార్థినులకు 3వ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే రాష్ట్రస్థాయిలోని ఇన్స్పెయిర్ కు పదవ తరగతి విద్యార్థిని డి. దివిజ ఎంపికయ్యింది. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్ లు అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దీక్షా దివస్ ను జయప్రదం చేయండి

**-బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు రవి ప్రసాద్**

**మణుగూరు రూరల్, సూర్య )(మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు చేపట్టిన మహోత్తర కార్యక్రమమైన నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు భోశెట్టి రవి ప్రసాద్ కోరారు.బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగే కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన : సీఐ నాగరాజు రెడ్డి



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటైన నామినేషన్ కేంద్రాల్లో శాంతి భద్రతల పరంగా పోలీసులు ఏర్పాట్లు సమీక్షించారు. ఈ నెల 30వ తేదీ నుంచి మూడు రోజులపాటు సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ఉండనుండటంతో అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి శుక్రవారం ప్రాంతంలోని నామినేషన్ సెంటర్లను పరిశీలించారు.మండలంలోని మొత్తం 8 నామినేషన్ కేంద్రాలను ఎస్ఐ అఖిలతోపాటు సిబ్బందితో కలిసి సందర్శించి అవసరమైన సూచనలు చేశారు. కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు తగిన స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సిఐ నాగరాజు రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు, అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి)ను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా డైయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి...

- రెండో దశలో మండలంలో ఎన్నికల నిర్వహణ..
- ఈనెల 30వ తేదీ నుండి నామినేషన్ల స్వీకరణ...
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి..
- ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

రెండో విడతలో మండలంలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండలంలో స్థానిక సంస్థ ఎన్నికలు రెండో విడత డిసెంబర్ 14వ తేదీ నిర్వహించడం జరుగుతుందని, మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలలో 16932 మంది జనాభాకు 98 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశామన్నారు. 10 గ్రామపంచాయతీలు 98 వార్డు సభ్యులగాను ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2 తేదీ వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందన్నారు. అన్నపురెడ్డిపల్లి–తొట్టిపంపు– మర్రిగూడెం గ్రామపంచాయతీ వారు అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో, అబ్బుగూడెం– పెంట్లం– నరసాపురం పంచాయతీ వారు నరసాపురం పంచాయతీ కార్యాలయంలో, ఊటుపల్లి–భీమునిగూడెం– గుంపెన– పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ వారు పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు వేయాలన్నారు. నామినేషన్ల కార్యాలయాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరిస్తారన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్లో వేసుకోవచ్చని, ఉప సవరణ రోజుకు ఒక నామినేషన్ మాత్రమే ఉండాలని, ఒకటి కంటే ఎక్కువ నామినేషన్ ఉంటే మొత్తాన్ని తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పనిసరిగా రిజర్వేషన్ ప్రకారం కుల సర్టిఫికెట్ లేకపోతే గెజిటెడ్ సంతకం చేపించాలన్నారు. అభ్యర్థులు ప్రత్యేకమైన బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఖర్చులన్నీ ఆ బ్యాంక్



అకౌంట్ నుంచి లావాదేవీలు నడపాలన్నారు. మండలంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా వివిధ పార్టీ నాయకులు , ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ రాజ్ అధికారి షేక్ షాబ్బా, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సావిత్రి ఉన్నారు.

## అసాధారణ మేధాసంపన్నులు
# సర్దార్ వల్లభాయ్ పటేల్



ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)

భారత చరిత్రలో అసాధారణ మేధా సంపన్నులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ 'భారత దేశ ఉక్కుమనిషి' ( ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా ) గా ప్రసిద్ధి చెందారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్య నారాయణ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు లోని 'విజ్ఞాన్' విద్యాసంస్థ శుక్రవారం నిర్వహించిన అవగాహనా సమావేశం లో సూర్యనారాయణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అచంచలమైన శక్తియుక్తులు, నాయకత్వానికి నిలువెత్తు రూపమని పేర్కొంటూ భారత జాతీయ కాంగ్రెస్ లో పటేల్ ప్రమేయం 1917 లో ప్రారంభం అయిందని, మహాత్మాగాంధీకి మిత్రుడయ్యారని అన్నారు. 1918 ఖేడా సత్యాగ్రహం, 1928 బార్డోలి సత్యాగ్రహం వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించినందున ఆయనకు సర్దార్ అనే బిరుదు లభించిందని తెలిపారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించడం జాతీయ నాయకుడుగా తన స్థానాన్ని పటిష్టం చేసిందని అన్నారు. స్వతంత్రం తదుపరి అసాధారణ దౌత్యనైపుణ్యాలు ప్రదర్శించి 560 కి పైగా సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయటం లో కీలకపాత్ర పోషించారని, గుజరాత్ లోని నాడియాడ్ లో 1875 లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పటేల్ ఉన్నతవిద్యకై ఇంగ్లాండ్ వెళ్లి న్యాయశాస్త్రం అభ్యసించారని 1913 లో దేశానికి తిరిగివచ్చి తదనంతరం జాతీయఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భారతదేశపు మొదటి ఉపప్రధాని గా, హోంమంత్రి గా మొక్కవోని ధృడదీక్ష, ఉక్కు సంకల్పం తో జాతీయ ఐక్యత ప్రాదేశిక సమగ్రత కై కృషి చేసి దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయం సొంతం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ ప్రజా హృదయాల్లో చిరస్థాయి గా, చిర యశస్విగా నిలిచిపోయిన దిగ్గజం గా పేర్కొంటూ ఆయన ఆశయాల సాధన కై మనమంతా పాటుపడాలని కోరారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు భేష్

- మెజిస్ట్రేట్ రాజమల్లు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి
- నిరాశ్రయులకు నేతాజీ యువజన సంఘం సాయం
- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)

సమాజ హితం కోసం తపిస్తున్న నేతాజీ యువజన సంఘం సేవలు భేష్ అని కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు.శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మతల్లి దేవాలయం, సి కాలనీ గేట్, పాల్వంచ బస్టాండ్, తదితర ప్రాంతాలలోని నిరాశ్రయులకు రగ్గులు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా ప్రతి ఏటా చలి కాలంలో రోడ్డు పక్కన ఉంటున్న నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు.నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత తమ పరిసర ప్రాంతంలోని అభాగ్యులకు తమ సహాయాన్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, నేతాజీ యువజన సంఘం సభ్యులు ఏవి రాఘవులు, అబ్దుల్ రజాక్, జిల్లేపల్లి స్టాలిన్, సయ్యద్ అక్బర్, ఎండి బాబర్, ఓం ప్రకాష్,మునిగెద శ్రీరామ్, ఏం సంతోష్, చిమ్మి నాయుడు, దుర్గాప్రసాద్, ఏరువా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం ఆయన పాఠశాలల ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించి మా ట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో 2025 26 సంవత్సరానికి గాను నిర్వహించిన ఎగ్జిబిటెడ్ లో ఆరోగ్య పరిశుభ్రత అంశంలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ప్రాజెక్టులో భాగంగా మునగ చెట్టు ఆకులతో 25 రకాలుగా ఆహార పదార్థాలు తయారుచేసి ప్రదర్శించినందుకు గాను జిల్లా స్థాయిలో విశ్వతేజ 9వ తరగతి (ఇంగ్లీష్) విద్యార్థి రెండవ బహుమతి గెలుపొందారు. బహుమతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా ఈఎల్పిఏ టాలెంట్ టెస్ట్ లో సీనియర్ విభాగంలో విశ్వతేజ జూనియర్ విభాగంలో పవన్ కళ్యాణ్ మండల స్థాయిలో మొదటి బహుమతి అందుకున్నారు. డిబేట్ విభాగంలో బి రామ్ చరణ్ మొదటి బహుమతి సాధించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విజయ్ కుమార్ రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారన్నారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్ బాబు , బి రామ్ కుమార్, ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, ఉన్నారు.

# భద్రాచలంలో ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

భద్రాచలం ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)

భద్రాచలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది... గురువారం నుండి ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు కాగా...20 వార్డుల కు గాను 28 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు అయ్యాయి... అభ్యర్థులు ఉదయం నుంచి అవసరమైన పత్రాలతో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి నామినేషన్లు పరిశీలించి అర్హులైన అభ్యర్థుల నుండి నామినేషన్ ఆమోదించారు.ప్రజలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ స్వీకరణ చేపట్టినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# రెండోరోజు నామినేషన్లు



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణాలో పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. తొలిరోజు మణుగూరులో సర్పంచ్ స్థానాలకు తొమ్మిది, ఇరవై మూడు వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి.అలాగే పినపాక మండలంలో పదిహేను సర్పంచ్ స్థానాలకు..పంతొమ్మిది వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాగా..రెండో రోజు మణుగూరులో 14 సర్పంచ్ స్థానాలకు,72 వార్డు మెంబర్ల కోసం నామినేషన్లు దాఖలు కాగా..పినపాక మండలంలో సర్పంచ్ స్థానాలకు 21,వార్డు మెంబర్ల కోసం 123 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# స్థానిక ఎన్నికలకు సిపిఎం సిద్ధం

- నీతి,నిజాయతీ కలిగిన అభ్యర్థులకే పట్టం కట్టండి



ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం సిద్ధంగా ఉన్నదని మెజారిటీ గ్రామపంచాయతీ లో సిపిఎం పోటీ చేయనున్నామని, ఓటర్లు సుపరిపాలన నీతి నిజాయతి కల్గిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు పిలుపునిచ్చారు.పార్టీ మండల కమిటీ సమావేశం ఏలూరి భవన్ లో పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఎం మెజారిటీ గ్రామ పంచాయతిలో సర్పంచ్, వార్డుల్లో అభ్యర్థులను బరిలో నిలుపుతున్నామని సిపిఎం అభ్యర్థులను అందరించాలని కోరారు. గతంలో గ్రామ పంచాయతి అభివృద్ధికి హామీలు ఇచ్చి నిలబెట్టుకొని పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ లో పాలన అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకో లేదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి యూరియా సమస్య తో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరు గ్యారంటీలు అమలు లో లోపాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల్లో కలిసోచ్చే వామపక్ష,లౌకిక పార్టీలను కలుపుకొని వెళ్తామని మతతత్వ బీజేపీ పార్టీని ఓడిస్తామని అన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేయడం కోసం ఓటర్లు కృషి చేయాలనీ స్వచ్ఛమైన పాలనకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, మాదారపు వెంకటేశ్వర్లు, ఖాదర్,లక్ష్మి, సర్వన్, వెంకటమ్మ, వెంకటమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.



## వంద శాతం సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండలంలో సొసైటీ సభ్యులకు వంద శాతం సబ్సిడీతో శనివారము మత్స్యశాఖ అధికారులు చేప పిల్లలను పంపిణీ చేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ ఆదే శాల మేరకు , ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, డేటా ఎంట్రీ ఆపరేటర్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణి చేస్తున్నట్లు తెలి పారు. రోళ్ళపాడు పంచాయితీ పరిధిలోని చెరువులో ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజన సొసైటీలకు నూరుశాతం సబ్సిడితో 1,32,000 చేప పిల్లలను చెరువులో వదిలారు. ఆర్ సి పేట పంచాయతీ పరిధిలోని మొరుట్ల పరికల చెరువులో 72,000 చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో సొసై టీ జిల్లా అధ్యక్షులు జోగా బుచ్చ య్య , మత్స్యశాఖ అధికారులు, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, మత్స్యశాఖ రోల్లపాడు సొసైటీ సభ్యులు చీమల రామయ్య, చీమల లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాజు, ఆర్ సి పేట పంచాయితీ మొరుట్ల పరికల వాగు మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మోడిగ నరసింహారావు, రాజు, కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఐసిడిఎస్ అధికారులు

- నెలలో ఐదు రోజులు కూడా విధులకు హాజరుకాని జూనియర్ అసిస్టెంట్
- ఐసిడిఎస్ పి ఓ సహకారంతోనే విధులకు హాజరు కావట్లేదనే ఆరోపణలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో 11.30 నిమిషాలు దాటిన ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. సమాచారం కోసం కార్యానికి వెళ్తే ఒక అధికారి కూడా కార్యాలయంలో ఉండడం లేదని చేసేదేమీ లేక వేచి ఉండలేక తిరిగి వెళ్లిపోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఐసిడిఎస్ అధికారులు స్థానికంగా ఉండకపోగా సదురా ప్రాంతం నుండి వస్తున్నప్పటికీ సమయానికి రావడం లేదనే ఆరోపణలు ఎప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి. కానీ ఐసీడీఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నెలలో ఐదు రోజులు కూడా విధులకు హాజరు కాదని విధులకు హాజరైన రోజు తనతో పాటు మరొకరిని తీసుకొస్తారని మరల రెండు గంటలకి వెళ్లిపోతారని జూనియర్ అసిస్టెంట్ పై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐసిడిఎస్ పిఓ జూనియర్ అసిస్టెంట్ కి పూర్తిస్థాయిలో సహ కారం అందిస్తున్నారని అం దుకే విధులకు హాజరుకారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరి పించి జూనియర్ అసిస్టెంట్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రామిక రంగాన్ని దేశ,విదేశీ పెట్టుబడిదారులకు బలవంతంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కార్మికులు అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ పెద్దల లాభాలకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేసిందని,కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేసేలా, కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తుందని విమర్శించారు. బ్రిటిష్ పాలనలో అంబేద్కర్ 14 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించారని అటువంటి చట్టాలను మార్చి కార్మికుల మీద ఎక్కువ పని గంటల ఒత్తిడి తీసుకొస్తుందని, కార్మికవర్గం పోరాడి సాధించిన లేబర్ చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను అమలు చేయడం సరైందికాదన్నారు.కార్మిక వర్గంపై మోడీ వివక్ష వీడాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరునాయక్,అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, గజ్జల శంకర్,భూక్యా శంకర్, మూడు భద్రి, తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలకు పౌష్టికాహారం అందించాలి

- ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరు కావాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదు
- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పిఓ బి, రాహుల్
- దుమ్ముగూడెం మండలంలో ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )**
గిరిజన సంక్షేమఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులదే అని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ సూచించారు... శనివారం దుమ్ముగూడెం మండల పరిధిలోఉన్న రేగుబ ల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కె గంగోలు, కొంగ వాగు గుంపు, జిపిఎస్ పాఠశాలలో ఆకస్మికంగా పి ఓ తనిఖీలు నిర్వహించారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడవలసిన బాధ్యత హెచ్ఎం ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఈ నేపథ్యంలో ముందుగా ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్, పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించారు.అనంతరం పిఓ మాట్లాడారు.విద్యార్థినిలకు చదువుతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, ఆశ్రమ పాఠశాలలో వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు ఉపాధ్యాయులు పనిచేసే సిబ్బంది తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులకు చెప్పకుండా ఎవరు ఇష్టం వచ్చినట్టు బయటకు వెళ్లకూడదని, ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన చార్టులు పరిశీలించి భవిష్యత్తులో మీరు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటినుంచే ప్రిపేర్ కావాలని విద్యార్థినిలకు సూచించారు.అనంతరం జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు ఏ విధముగా రాస్తున్నది చదువుతున్నది వారి ద్వారా బోర్డుపై రాయించి వాటికి సంబంధించిన పదముల అర్థాలను అడిగి తెలుసుకున్నారు. జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికల విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉంచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా వెనుకబడ్డ పిల్లలను గుర్తించి వారు వర్క్ బుక్ లోని అంశాలు పదములు కూడికలు తీసివేతలు సక్రమంగా చేసేలా ఉపాధ్యాయులు నేర్పించాలని ఉపాధ్యాయులు సమయానికి తమ విధులకు హాజరుకావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రేగుబల్లి పాఠశాల హెచ్ఎం సావిత్రి, వార్డెన్ పార్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నేత కేసీఆర్

- పదేళ్లపాటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన కెసిఆర్
- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- కేసీఆర్ లేనిదే తెలంగాణ లేదు-- కాపు కృష్ణ

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
కెసిఆర్ చచ్చుడో... తెలంగాణ వచ్చుడో... అనే నినాదం తో నిరాహార దీక్ష మొదలు పెట్టి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నేత కేసీఆర్ అని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన నేతా కేసీఆర్ అని కొనియాడారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. తులం బంగారం, మహిళలకు రూ.2500, రూ 4 వేలకు పెన్షన్ పెంచలేదని, రూ.15వేలు ఇస్తామన్న రైతు బందును పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ.. కెసిఆర్ వెంట సింగరేణి కార్మికులు నడిచారు అన్నారు.నాడు పిడికెడు మందితో పోరాటం చేస్తే హేళన చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 కోట్ల మంది ప్రజలను కెసిఆర్ ప్రభావితం చేసారన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామ్యం ఉన్నందుకు సంతోషంగాఉందన్నారు. కేసీఆర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎలక్షన్ లలో కోలుకోలేని దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు.





# టేకులపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశాలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ అధ్యక్షతన మద్రాస్ తండా, బిల్లుడు తండా గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం గ్రామస్తులకు దిషా నిర్దేశం చేసారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, నెరవేర్చిన హామీలపై ప్రజలకు వివరిస్తూ.. అత్యధిక స్థానలను గెలుచుకునే విధంగా ప్రజలు చైతన్యంతో పని చేయాలి.రానున్న రోజుల్లో గ్రామాలను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజలు చైతన్యంతో ముందడుగు వేయాలి.అధిక సంఖ్యలో సమావేశానికి గ్రామ ప్రజలు హాజరైయ్యారు. ఈ క్రమంలో ప్రజల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో, ఎమ్మెల్యే కోరంఎమ్మెల్యే కనకయ్య సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రపంచం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో ఉంటుంది

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రపంచం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు అన్నారు. శనివారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడరు. కేసీఆర్ లేకపోయుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్ప డేదే కాదని, ఆయన నాయకత్వం లోనే తెలంగాణ సాధించామని గుర్తుచేశారు. ఇంకా 300 సంవత్సరాలు పోయినా కేసీఆర్ లాంటి నాయకుడు లేకుండా తెలంగాణ రాదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే గొప్ప నాయకుడిగా కేసీఆర్ నిలిచారని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం దినదినాభివృద్ధి చెందిందని చెప్పారు. తెలంగాణ ఉద్య మంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, ప్రజలు అందించిన సహకారంతో మాత్రమే ఆ పోరాటం విజయవంతమైందని చెప్పారు.కేసీఆర్ తమ నాయకుడని,ఆయన సిద్ధాంతాలు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవిస్తాయని తెలిపారు.





# ఉల్లాసంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

- క్రీడా స్ఫూర్తిని చాటిన దివ్యాంగులు
- జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల, పోటీలు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలన్నారు. ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసి కొల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. ఈ పోటీలలో షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.



## చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి : డిఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి శనివారం పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం పోలీస్ చెక్ పోస్టును తనిఖీ చేశారు. ప్రముఖ పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న మణుగూరు, పినపాకలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఆయనవెంట సిఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు బ్రేక్

- ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ను ఆశ్రయించిన తాళ్లూరి రామారావు
- గ్రామ పంచాయతీ ఎన్నికలు నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు
- ఎన్నికలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఏజెన్సీ ప్రాంత పరిధిలో లేని జూలూరుపాడు గ్రామాన్ని గిరిజన గ్రామంగా గుర్తించవద్దని తాళ్లూరి రామారావు అనే వ్యక్తి గత అక్టోబర్ 15న తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తేదీలు ఖరారు చేసింది.జూలూరుపాడు గ్రామానికి మూడవ విడతలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది.రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలను హైకోర్టు నిలుపుదల చేయటంతో గ్రామంలో ఎన్నికల నిర్వహణకు అవకాశం లేదు.తాళ్లూరి రామారావు అనే వ్యక్తి 2025 అక్టోబర్ 15 న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.తన రిట్ పిటిషన్ లో చీఫ్ సెక్రటరీ,గిరిజన సంక్షేమ శాఖ,జిల్లా కలెక్టర్,కంఏజెంట్,హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ న్యూఢిల్లీ, తహశీల్దార్ జూలూరుపాడు, పంచాయతీ కార్యదర్శి జూలూరుపాడును ప్రతివాదులుగా చేర్చాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని జూలూరుపాడు గ్రామాన్ని గిరిజన ప్రాంత గ్రామంగా పరిగణించవద్దని న్యాయం చేయాలని పిటిషనర్ హైకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 29921 ఆఫ్ 2025 దాఖలు చేసారు.07 డిసెంబర్ 1950 నవంబర్ 26,16 అక్టోబర్ 1949 జారీ చేసిన 2, (16, 1359, 2) రాజ్యాంగ విరుద్ధమని,భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లోని పేరా 6 లోని ఆర్టికల్ 244(ఐ) రాజ్యాంగంలోని ఆర్టికల్ 372 ను ఉల్లంఘించారని పిటిషనర్ రామారావు న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్ళారు.1949 సంవత్సరంలో రాజ్ ప్రముఖ్ జారీ చేసిన 2, పదహారవ డే 1359 ఫాస్లీ నోటిఫికేషన్ తెలపలేదని అన్నారు. జూలూరుపాడు గ్రామం నాటి వరంగల్ జిల్లా మధిర తాలూకాలో ఉందని,పాల్వంచ తాలూకాలో అంతర్భాగంగా లేని జూలూరుపాడు మండలంలోని, జూలూరుపాడు గ్రామాన్ని అధికారులు షెడ్యూల్డ్(గిరిజన) గ్రామంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని రామారావు పిటిషన్ లో విన్నవించారు. మూడవ విడతలో జూలూరుపాడు గ్రామ పంచాయతీకి జరిగే ఎన్నికలను నిలుపుదల చేసేలా అధికారులను ఆదేశించాలని పిటిషనర్ హైకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్ అభ్యర్థనను మన్నించిన ఉన్నత న్యాయస్థానం నవంబర్ 28 శుక్రవారం రోజున ఎన్నికలను నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.కోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. దింతో జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు బ్రేక్ పడింది.తదుపరి ఆదేశాలకు అనుగుణంగా జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని జూలూరుపాడు ఎంపీడీఓ పురేటి అజయ్ పేర్కొన్నారు.



## ముగిసిన పంచాయతీ నామినేషన్లు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

**మణుగూరు మండలానికి సంబంధించి 14 పంచాయతీల సర్పంచ్ స్థానాలకు.. మూడు రోజుల్లో 83 నామినేషన్లు దాఖలయ్యాయి.132 వార్డు సభ్యుల స్థానాలకు మూడు రోజుల్లో 441 నామినేషన్లు దాఖలయ్యాయి.**







## డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

# ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం..

- వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- బలమైన భద్రతా ప్రణాళిక సిద్ధం
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్)**
చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తి చేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తి స్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు.ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిష్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన రేగా కాంతారావు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
పాల్వంచ లోని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వై రమణ మూర్తి నాయుడు (డిష్ నాయుడు) తల్లి పైడితల్లి ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు శనివారం వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి,మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఎం రాజు గౌడ్ , మండల ప్రెసిడెంట్ పూసల విశ్వనాథం,రామ్మూర్తి , ఎక్స్ ఎంపీపీ సరస్వతి, మహిళా బిఆర్ఎస్ నాయకురాలు సింధు తపస్వి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా చందు నాయక్, ఆర్ వి రమణ చౌదరి, ప్రభాకర్ రెడ్డి,కాపు సంఘం నాయకులు శీలంశెట్టి రంగా రావు, బిఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో 12వ మహాసభ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
టీఎస్ యుటిఎఫ్ టేకులపల్లి 12వ మహాసభ లో టేకులపల్లి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా డి. హరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా టీ. లక్ష్మణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు వి. వరలక్ష్మి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగినది. 12వ మహాసభలో భాగంగా పూర్వ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రాజు నీ స్మరించుకుంటూ సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఎన్నికలు ఎన్నికల అధికారిగా భూక్య కిషోర్ సింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాగంగా మండల నూతన కోశాధికారిగా లక్ష్మ,ఉపాధ్యక్షులుగా బి. మాన్సింగ్ , వై.భానుప్రియ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






## వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించిన ఎంఈఓ బాలాజీ

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని పెనగడప గ్రామ పంచాయతీ కు 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న మారుమూల గ్రామమైనటువంటి మర్రిగూడెం లోని ఛత్తీస్ ఘడ్ నుంచి వలస వచ్చిన గుత్తి కోయ నివాస ప్రాంతం ను మండల విద్యాశాఖధికారి బాలాజీ తమ ఉపాధ్యాయ బృందం తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ గుత్తి కొయ్య కుటుంబాలతో మాట్లాడుతూ మీ పిల్లలు పాఠశాల లేక చదువుకు దూరంగా ఉన్నందున వారు చదువుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయిస్తానని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, కరిముల్లా, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలు, రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



- స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూనెం ప్రదీప్ కుమార్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని, పట్టణ అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తున్నానని తెలిపారు. భద్రాచలంలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. పట్టణంలోని అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, శుభ్రత, కాలువల విస్తరణ, రహదారుల మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా, ప్రజలే తన బలం అని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని పూనెం ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా భద్రాచల ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో రేపాక రామారావు గుప్తా, గుమ్మలూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.




## ఏకగ్రీవం పేరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం

- పేదల కొరకు పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవం పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నా యన్నారు. దింతో పెను ప్రమాదం పొంచి ఉందని,ప్రజలు ఓటు వేసి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే హక్కును లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ఏకగ్రీవాలపై ఎన్నికల సంఘం అధికారులు సమగ్ర విచారణ జరిపాలని డిమాండ్ చేసారు.డిసెంబర్ 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరా టాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జూలూరుపాడు మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో సిపిఎం పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు వల్లమల చందర్ రావు,గార్లపాటి వెంకటి, గడిదేసి కనక రత్నం,జల్లిక రాధా కృష్ణ,దారావత్ రమేష్,బోడ అబిమిత్ర,బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## నూతన లేబర్ కోడ్స్ అమలుతో ఫ్లోర్ వేజ్...

- దేశవ్యాప్తంగా కార్మికులకు ఆర్థిక ప్రయోజనం
- నూతన లేబర్ కోడ్స్ వలన బొగ్గు గని కార్మికులకు ఎటువంటి నష్టమూ లేదు
- జేబీసీసీఐ సభ్యులు, ఏ.బి.కె.ఎం.ఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బంగ్లాస్ ఏరియాలో గేట్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశానికి పిట్ కార్యదర్శి విజయ్ అధ్యక్షత వహించగా జేబీసీసీఐ సభ్యులు, ఏ.బి.కె.ఎం.ఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బి.ఎం.ఎస్ యూనియన్ కోల్ ఇండియా, సింగరేణిలలో 23 జూలై నుండి 17 సెప్టెంబర్ వరకు నిర్వహించిన దేశవ్యాప్త ఆందోళనల ఫలితంగా, కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, ఖాళీ క్వార్టర్ల కేటాయింపు, కుటుంబాలకు మెడికల్ సౌకర్యాలు, పిల్లల ఉన్నత విద్యావకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక ప్రయోజనాలు అందించబడినట్లు పేర్కొన్నారు. ఈ ప్రయోజనాలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అందేలా బి.ఎం.ఎస్ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్స్ దేశంలోని కార్మికులకు గొప్ప ప్రయోజనాలు చేకూరుస్తాయని, ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఒకే రకమైన కనీస వేతనం (యూనిఫామ్ ఫ్లోర్ వేజ్) అమల్లోకి రావడం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు మరింత ఆర్థిక రక్షణ కలుగుతుందని వివరించారు. ఈ కోడ్స్ వలన ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ, కమ్యూనిస్టు, కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే కోడ్స్‌ను వ్యతిరేకిస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. గతంలో కూడా రాజకీయ కారణాలతో బొగ్గు గనుల వేలంపాటను వ్యతిరేకించడం ద్వారా సింగరేణికి భారీ నష్టం జరిగిందని, ఇప్పుడు అదే సంఘాలు మళ్లీ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, ఆకుపేషన్ సేఫ్టీ, హెల్త్,వర్కింగ్ కండిషన్స్ కోడ్ లో కార్మిక వ్యతిరేక అంశాలను బి.ఎం.ఎస్ ఇప్పటికే గుర్తించి, వాటి సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాల్ రావు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న యూనియన్ కార్మికులపై ఎలా అన్యాయం చేసిందో, ప్రస్తుతం అధికారంలో ఉన్న యూనియన్ కూడా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా అదే విధంగా ప్రవర్తిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి బి.ఎం.ఎస్ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్, జీఎం పర్సనల్ వెల్ఫేర్, జీఎం, ఈఈ సెల్, జీఎం సివిల్, డీజీఎం పర్సనల్ ఐ ఆర్, తదితర యాజమాన్య అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంలో సంఘం రిజిస్ట్రేషన్ కాపీ, బైలాస్ కాపీలను యాజమాన్యానికి అధికారికంగా అందజేశారు.ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు చెవ్వ మహేశ్ కుమార్, ఉపాధ్యక్షులు దొడ్డి నిర్మల, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు రాకేష్, రఘు, పాల్గొన్నారు.

**-యూనియన్ లో చేరికలు**

ఈ సందర్భంలో దాదాపు 10 మంది మహిళా కార్మికులు, 5 మంది పురుష కార్మికులు యూనియన్ సభ్యత్వం పొందారు. పిట్ సెక్రటరీ సామంతుల విజయ్‌కుమార్ సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో సరళ, లలిత, మెహబీ, రోజా, అశ్లీ, కాంతా, కోటేశ్వరి, లక్ష్మణ్, వెంకటేష్, లక్ష్మీపతి, రాంబాబు, రాజు, కళ్యాణ్, ఉమేష్, రమేష్ తదితరులు సభ్యత్వం పొందారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**భద్రాచలం సూర్య(మేజర్ న్యూస్)**

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి 11 మంది అభ్యర్థులు సర్పంచ్ స్థానానికి తమ నామినేషన్లు ను అందజేశారు... 20 మేజర్ గ్రామపంచాయతీలోని వార్డు మెంబర్ స్థానాలకు మొత్తం 98 మంది తమ నామినేషన్లు దాఖలయ్యాయి .. గురువారం సర్పంచ్ స్థానాలకు బి ఆర్ఎస్ సిపిఎం,గొండ్వానా పార్టీలు బలపరిచిన అభ్యర్థి మానెం రామకృష్ణ తమ నామినేషన్ సమర్పించగా.. అదే రోజు న కాంగ్రెస్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర తమ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు.ఇకపోతే శనివారం నామినేషన్ల గడువు పూర్తి కావడంతో ఆశ వ హులు గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థులు ముందుకు రాగా బిజెపి అభ్యర్థి హరి చంద్రనాయక్, కాంగ్రెస్ రెబల్గా మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పూనెం ప్రదీప్ కుమార్, సైతం ఇంకా ఆరు మంది సర్పంచ్ స్థానానికి తమ నామినేషన్లను అధికారులకు సమర్పించారు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శనివారం మూడో రోజు ఆక రి కావడంతో అత్యధికంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ వార్డు స్థానాలకు వార్డు సభ్యులుగా గురువారం 12, శుక్రవారం 16, శనివారం 70 మంది పెద్ద మొత్తంలో 98 మంది పోటీలో ఉండేందుకు అభ్యర్థులు పత్రాలను అధికారులకు అందజేశారు.. ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలు పడి నామినేషన్లు దాఖలు చేశారు.. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎన్నికల కేంద్రం వద్ద సందడి వాతావరణం నెలకొంది. మేజర్ గ్రామపంచాయతీ కావడంతో నామినేషన్లను వేసే అభ్యర్థులు బారులు తీరారు. కేంద్రం వద్ద శనివారం నామినేషన్ల పర్వం ముగింపు కావడంతో ఎన్నికల అధికారులు సుమారు తొమ్మిది గంటల వరకు అభ్యర్థుల నుండి నామినేషన్ల పత్రాలు స్వీకరించారు.. ఈ నేపథ్యంలో ఎన్నికల కేంద్రం వద్ద నాయకులు, కార్యకర్తలు కొలాహలం కనిపించింది... ఈ నేపథ్యంలో భద్రాచలంలో నామినేషన్ల కేంద్రం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.మొదటి విడతగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చేపట్టిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాష్ట్రస్థాయి నుండి స్పష్టమైన ఆదేశాలు రావడంతో నామినేషన్ల స్వీకరణ పరిశీలన పూర్తిస్థాయిలో నిర్వహించేందుకే అధికారులు చర్యలు చేపట్టారు..

## పంచాయతీ బరిలో గాండ్ల సురేష్

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల 1వ వార్డు జనరల్ రిజర్వుడు స్థానంలో బీసీ అభ్యర్థి గాండ్ల సురేష్ బరిలో నిలిచారు.శనివారం ఆయన తన నామినేషన్ దాఖలుచేశారు. కాంగ్రెస్ పార్టీ.. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి జేజేలు కొడుతున్న క్రమంలో బిసి కి అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , కొలిపిన్ని మానస, గద్దల ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, భాగం రవి, బుర్ర సదానందం తదితరులు పాల్గొన్నారు.





# పదవీ విరమణ పొందిన ఉద్యోగులు

- **సన్మానించిన ఐఎన్ టీ యూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-**
కొత్తగూడెం ఏరియాలో వికేసీఎం పి . వసంత్ కుమార్ ఈ.పి ఆపరేటర్, టీ. రమేష్ బాబు క్రషర్ ఆపరేటర్ ఉద్యోగులు పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో నర్సింహ రావు ,మేనేజర్ మురళి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ . రజాక్ పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ 41 సావంత్సరాలు సింగరేణిలో, ఐ ఎన్ టీ యూసీ యూనియన్ లో క్రమ శిక్షణ తో పని
చేసి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం చేస్తూ సింగరేణి లో పనిచేశారని, వారిని దేవుడు చల్లగా ఉండాలని, వారు కుటుంబం తో సుఖంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి, విప్లవకుమార్, భీముడు, భారత్, కాసర్ల సమ్మయ్య, కనకం కుమార,రామారావు, తోకల రామస్వామి, నాగమోహన్, లక్ష్మణ్ రాజు, దుర్గా సింగ్,కే. రవీందర్, రాజేంద్ర . ప్రసాద రావు, ఎస్ ప్రసాద రావు, బుక్క శ్రీనివాస్, పిట్ట శ్రీనివాస్, మీ.హనుమంతు, మీ.శ్రీనివాస్, మీసా లక్ష్మీనారాయణ, పిచ్చయ్య , లీలా మనోహర్, మొహియుద్దీన్, పహీం పాషా,గువ్వల శ్రీను, గొగ్గేల శ్రీను, బియ్యని ప్రసాద్, రాజేశ్వర్ రావు, బొక్క శ్రీను, బొడ్డుల శ్రీను, ఇల్లందుల శ్రీను,చారి, కొలుగూరి శ్రీనివాస్, ఎస్.బాబూరావు,శ్రీధర్, హైదర్ అలీ,ఆర్ సీ హెచ్ పీ పిట్ శంకర్ బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం







**ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ.**

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**
సత్తుపల్లిలోని పిల్లల వైద్య నిపుణులు డా. సురేష్ రామాల సారథ్యంలో నడుస్తున్న న్యూ స్టార్ చిల్డ్రన్ హాస్పిటల్ అండ్ ఫౌండేషన్, అశ్వారావుపేట మండల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టింది. న్యూ స్టార్ మేనేజర్ యర్రంశెట్టి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.అశ్వారావుపేట మండల పరిధిలోని మామిళ్లవారి గూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత ఆరోగ్య అవగాహన మరియు వైద్య పరీక్షల మెగా శిబిరం అత్యంత విజయవంతమైంది. ఈ శిబిరంలో ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర పరీక్షలు నిర్వహించారు.ఈ అరుదైన ఉచిత వైద్య అవకాశాన్ని మామిళ్లవారి గూడెం పరిసర గ్రామాలైన తిరుమలకుంట, రెడ్డిగూడెం, బండారిగుంపు, సుద్దగోతుల గూడెం, ఉసెర్లగూడెం ల నుండి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు.ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పైగా పిల్లలు, విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. డా. సురేష్ రామాల నేతృత్వంలోని అనుభవజ్ఞులైన వైద్య బృందం స్వయంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు ఆరోగ్య సలహాలు అందించారు.ఆరోగ్య పరీక్షలు పూర్తయిన తర్వాత, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, మెరుగైన ఆరోగ్య జీవనశైలిపై విలువైన సలహాలు అందించారు.

**లక్ష్యం నెరవేరింది: యర్రంశెట్టి రవి**

ఈ సందర్భంగా న్యూ స్టార్ మేనేజర్ యర్రంశెట్టి రవి మాట్లాడుతూ, "మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది చిన్నారుల ఆరోగ్య సమస్యలను గుర్తించి, పరిష్కరించగలిగాం." అని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి, గ్రామ పెద్దలకు మరియు సహకరించిన వైద్య బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.






# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలి

## – ఏసిపి తిరుపతిరెడ్డి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశపురం ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల భద్రత, శాంతిభద్రతలపై అధికారులు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. వివాదాలకు దారి తీసే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాత గొడవలు, ఘర్షణలకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఫ్లయింగ్?స్క్వాడ్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే కేసులు నమోదు చేయాలని చెప్పారు. నామినేషన్? కేంద్రాల లోపల, బయట సీసీటీవీ పర్యవేక్షణ ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై, ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమస్యలకు కారణమయ్యే వ్యక్తులను ముందస్తుగా బైండోవర్ చేస్తున్నట్లు వెల్లడించారు.స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలీసుల సూచనలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఏవైనా సమస్యలు వచ్చిన వెంటనే సంబంధిత సెక్టార్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇవ్వాలని, వారి ఫోన్ నంబర్లను ప్రజలకు అందజేసినట్లు తెలిపారు.అవాంఛనీయ సంఘటనలను ముందుగానే అడ్డుకునేందుకు చర్యలు చేపట్టామని, అనవసరమైన గొడవలు చేసి కేసుల్లో ఇరుక్కోకూడదని సూచించారు. ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించుకోవాలనుకునేవారు తప్పనిసరిగా ముందస్తుగా పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తిరుమలాయపాలెం అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్‌తో పాటు పోలీస్ సిబ్బంది, మండలంలోని పలువురు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాలరాజును సన్మానిస్తున్న ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్

## – ఏఐసీసీ ఆధ్వర్యంలో ధర్నాసి బాలరాజుకు ఘన సన్మానం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 29**



అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఏనోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయ మిత్రులు ధర్నాసి బాలరాజును శనివారం ఘనంగా శాలువాలతో సత్కరిం చారు.టీయుడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర, ఖమ్మం జిల్లా కమిటీ వారు ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టుల పై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమి ంచడంతో టీజీఎం చర్చి నందు ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ సందర్భ ంగా రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్,మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరంజ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఓనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటా....

## -లైన్ దాటను... పార్టీగెలుపు కోసం పని చేస్తా...
## -కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమమే గెలిపిస్తాయి...
## -సర్పంచ్ బరిలో కీసర మధుసూదన్ రెడ్డి....

**కల్లూరు, నవంబర్ 29 (సూర్య న్యూస్) :**



అభ్యర్థి ఎవరైనా అధిష్టాన నిర్ణయం శిరోధార్యం అని,పార్టీ లైన్ దాటకుండా అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని పేరువంచ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసర మధుసూదన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఆశావాహులు తమ అనుచరులతో మంతనాలు, సంప్రదింపులు, రహస్య భేటీలు ప్రారంభించారు. అధిష్టానం అంగీకరిస్తే ఎన్నికలల్లో పోటీకి సిద్ధమయ్యే విధంగా వ్యూహ, ప్రతి వ్యూహాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీలోనే అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అధిష్టానం ఎవర్ని సూచిస్తుందో అర్థం కాక మల్లగుల్లాలు పడుతున్నారు. వీరికి తోడు ఇండిపెండెంట్, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు వ్యూహాత్మక రచనలు చేయడంతో గెలుపు రేసులో ఉన్న అభ్యర్థుల సైతం ఇరకాటంలో పడే పరిస్థితి ఏర్పడినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో చతుర్ముఖ పోటీ ఏర్పడే అవకాశాలు ఉండగా, అధికార పార్టీ కాంగ్రెస్ లోనే ఇద్దరు అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతున్నట్లు తెలియ వచ్చింది.ఎన్నో ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్న కీసర మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ పడుతున్నారు.అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం,అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తామని అంటున్నారు. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీని నష్టపరిచే విధంగా వ్యవహరించబోమని మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎవరిని సూచిస్తే వారికి సంపూర్ణ మద్దతుతో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేస్తామన్నారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని తెలిపారు. 2009 నుండి 14 వరకు పేరువంచ గ్రామపంచాయతీ లో ఉప సర్పంచ్ గా పని చేశానని అన్నారు. నాతో పాటు నా సతీమణి కీసర కృప సొసైటీ డైరెక్టర్ గా పనిచేస్తుందని అన్నారు. నిరంతరం ప్రజల క్షేమం, రైతు సంక్షేమ కోసం పాటుపడుతున్నామని తెలిపారు. రైతులకు క్రాప్ లోన్లు, ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఓపెన్ చేయడం జరిగిందని, యూరియా విషయంలో ఏ సమస్య లేకుండా రైతులందరికీ యూరియా సప్లై చేసి రైతులు కు సహాయ సహకారాలు అందించామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సహకారం ఉందని అధిష్టానం ఆదేశిస్తే ఎంత మంది బరిలో ఉన్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. పార్టీలో ఉన్న నాయకులందరూ ఎటువంటి వర్గాలకు తావు లేకుండా, కలిసి పనిచేయాలని నా యొక్క ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు.

# గ్రామఅభివృద్ధి, ప్రజల క్షేమమే నాకు ముఖ్యం

## -గ్రామ ప్రజల మద్దతు నాకే ఉంది....
## – మంత్రి పొంగులేటి ప్రోత్బలంతో రాజకీయంలోకి వచ్చా....
## -ఎమ్మెల్యే రాగమయి గెలుపు కోసం కృషి చేశా...
## -సర్పంచ్ బరిలో మోహన్ రెడ్డి...

**కల్లూరు, నవంబర్ 29 (సూర్య న్యూస్) :**



పేరువంచ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, గ్రామ ప్రజల క్షేమం కోసమే సర్పంచ్ బరిలో ఉంటానని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కీసర మోహన్ రెడ్డి అన్నారు. 2014 నుండి రాజకీయాలలోకి వచ్చి ప్రజల వెన్నంటే ఉండి పనిచేశానని అన్నారు. వైయస్సార్సీపి పార్టీ నుండి 2014 లో ఎంపీటీసీగా నా భార్య పోటీచేసిందని, నా కుటుంబాన్ని రాజకీయాల్లో కి తీసుకొచ్చింది రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.అప్పటినుండి వారి వెంట ఉంటున్నామని, వారు సూచనలు, ఆదేశాలతో సత్తుపల్లి శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషమైన కృషి చేశానని అన్నారు. గ్రామములో ప్రజల పూర్తి మద్దతు నాకే ఉందని, ఏ సర్వేలో చూసిన నా గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల క్షేమం కోరే వ్యక్తి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి మీరేనని ఏ నోట విన్న గ్రామములో వినపడుతుందని అన్నారు. స్వతగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండటంతో పాటు ప్రజల పక్షపాతి, విద్యావేత్త కావడం వల్ల ప్రజల ఆధార అభిమానులకు చూరగోన్నాడు. గ్రామంలో ప్రభుత్వము ఇచ్చే సంక్షేమ పథకాలు అభివృద్ధి పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహదపడతాయని తెలిపారు. రెండు సంవత్సరాలుగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో ఎంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అధిష్టానం పరిశీలించి ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆదేశిస్తే గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజల యొక్క వ్యక్తిగత అభిమానంతో పాటు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు తోడైతే గెలుపు సునయాసనముగా ఉంటుందని తెలిపారు. ఏది ఏమైనా ఒకవేళ అభ్యర్థిగా ప్రకటించకపోయిన కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూనే, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఖరాఖండిగా తెలిపారు. పేరువంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు గుర్రాల కోసం అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# సర్పంచ్ పదవికి వేలం నిర్వహించారనే ప్రచారం అవాస్తం

## – సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ వేసేందుకు సమాయత్తం
## –జోగ్గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం జోగ్గూడెం పంచాయతీ సర్పంచ్ పదవికి వేలం నిర్వహించారనే ప్రచారం అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్,సీనియర్ పార్టీ నాయ కులు జర్పల ఫుల్ సింగ్,భూ క్య లక్ష్మణ్ అన్నారు.శనివారం వారు కామేపల్లి లో విలేకరుల తో మాట్లాడారు.సర్పంచ్ తోపాటు వార్డు సభ్యుల పద వులకు ఆశావాహులందరూ ఆదివారం నామినేషన్ వేసేందుకు సమాయత్తం అవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో గ్రామ పెద్దలు జర్పల ఉదయ్,జర్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

